
సిఎం చేతుల మీదుగా బీ ఫామ్ అందుకుంటున్న చింత ప్రభాకర్

## బీ ఫాం అందుకున్న చింత ప్రభాకర్

**సదాశివపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు చింత ప్రభాకర్ సోమవారం పార్టీ బీఫాం అందుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక 2014లో 2018లో చింత ప్రభాకర్ సంగారెడ్డి స్థానం నుంచి పోటీ చేసిన విషయం పాఠకులకు విధితమే. మూడవ మారు పోటీ చేసేందుకు అభ్యర్థులు అధికం అయింది. పట్నం మాణిక్యం, పులిమామిడి రాజు, ఆత్మకూరు నాగేష్‌లు పార్టీ బీఫాం కొరకు తన వంతు ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన ఆఖరకు చింత ప్రభాకర్‌కే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తూ సిఎం కేసిఆర్ పార్టీ బీఫాంను అందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త


బ్రహ్మచారినిగా దర్శనమిస్తున్న మూలవిరాట్ వనదుర్గా మాత

## బ్రహ్మచారిని రూపంలో వన దుర్గామాత

**పాపన్నపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వన దుర్గా భవాని మాత రెండవ రోజైన సోమవారం విదియను పురష్కరించుకుని బ్రహ్మచారిని (గాయత్రీ దేవి)గా గులాబీ రంగులో దర్శనమి చ్చారు. ఆలయంలో వేద బ్రాహ్మణులు ఉదయాన్నే మూల విరాట్ వన దుర్గా మాతను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు గణపతి పూజ, అఖండ దీపారాధన నిర్వహించారు. మూలవిరాట్ వనదుర్గా మాతతో పాటు ఏడుపాయల్లోని గోకుల్ షెడ్‌లో ఉత్స వ విగ్రహానికి గులాబీ రంగు అలంకరణలో అమ్మవారిని బ్రహ్మచారిని (గాయత్రీదేవిగా) అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.


ఉద్యమ సమయంలో పద్మాదేవేందర్‌రెడ్డి వెంట భూమ మల్లేశం (ఫైల్)

## పద్మక్క కోసం పనిచేస్తే ప్రాణం పోతున్న పట్టించుకోలే...!!

### అక్కను తిట్టినోళ్లకేమో పదవులు..!!
### బీఆర్ఎస్ కార్యకర్త భూమ మల్లేశం ఆవేదన
### సోషల్ మీడియాలో వైరల్

**రామాయంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త ః** టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుండి కార్యకర్తగా పనిచేస్తూ, పద్మాదేవేందర్‌రెడ్డి జెడ్పీటీసీగా పోటీ చేసిన నాటి నుండి ఆమె వెంట నడుస్తూ, గతంలో టీఆర్ఎస్ పార్టీ ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వని సమయంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసినా....ఆమె వెన్నంటూ ఉండి సేవ చేస్తే... తాను ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎంత మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఓ బీఆర్ఎస్ కార్యకర్త చేసిన పోస్టులు రామాయంపేట సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఎన్నికల వేళ ఇతర పార్టీల నుండి కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటున్న తరుణంలో, పట్టణానికి చెందిన భూమ మల్లేశం అనే వ్యక్తి సుమారు 20 ఏళ్లకు పైగా బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి సేవ చేస్తే పట్టించుకోలేదని చేసిన పోస్ట్ రామాయంపేటలో చర్చనీయాంశమైంది. మెదక్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుకి నా విన్నపం అంటూ మొదలు అయిన ఆ పోస్టు పద్మాదేవేందర్‌రెడ్డి జెడ్పీటీసీగా పోటీ చేసిన నాటి నుండి నేటి వరకు ఆమె వెంట ఉండి, ఎన్నో ఎలక్షన్లలో గెలిపించుకున్నామని, కానీ 2002 నుండి నేటి వరకు పార్టీ నుండి గాని, పద్మాదేవేందర్‌రెడ్డి నుండి గాని ఎలాంటి సహాయం అందలేదని ఆపోస్టులో ఆవేదన వ్యక్తం చేశాడు. తాను అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలైతే, ఏదైనా సహాయం దొరుకుతుందని ఎమ్మెల్యేకు, ఆమె భర్త దేవేందర్‌రెడ్డికి ఫోన్ చేస్తే కనీసం స్పందించలేదని ఆపోస్టులో వెల్లడించారు. మేము ఎమ్మెల్యే వెంటే నడుస్తున్న సమయంలో నాడు ఆమెను తిట్టిన వారికి, మోసం చేసిన వారికి నేడు ఆమె పదవులు కట్టబెట్టారని పేర్కొన్నాడు. భూమ మల్లేశం వాట్సాప్ గ్రూపులలో చేసిన ఈ పోస్టు, కొత్తగా పార్టీలో చేరుతున్న వారిని ఆలోచనలో పడేసింది.

## ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఐఐటి హైదరబాద్ కీలకపాత్ర

### రాష్ట్ర గవర్నర్ తమిళిసై



కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై తదితరులు

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 16,ప్రభాతవార్త:** దేశంలో ఆవిష్కరణలను ప్రోత్స హించడంలో ఐఐటిహైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై అన్నారు. ఐఐటిహైదరాబాద్‌లోని క్యాంపస్‌లోనూతనంగా నిర్మించిన బివిఆర్ సైన్స్ భవనం ప్రారంభోత్సవ వేడుకలు, ఫౌండేషన్‌వీక్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈసందర్బంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రస్తుత తరం విద్యార్థులు చాల ప్రతిభావంతులు, వినూత్నత సాంకేతికతను కలిగి ఉన్నారని అన్నారు.సాంకేతికంగా అకలితో ఉన్న యవతను ప్రోత్స హిండంలో బివిఆర్ సైన్స్ వంటి పాఠశాల కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.దేశానికి యవత వినూత్న పారిశ్రామికవేత్తలను సృష్టించేందుకు బివిఆర్ సైన్స్ దారి చూపుతుందని ఆశిస్తున్నాఅని అన్నారు.సమావేశంలో సైన్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చైర్మేన్ డాక్టర్ మెహన్‌రెడ్డి,ఐఐటిహైద రాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్‌మూర్తిలు ప్రసంగించారు. కార్యక్రమంలో బయోటెక్ చైర్మేన్ డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ముగిసిన జోనల్ ఆటల పోటీలు

**హత్నూర అక్టోబరు 16,ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలల 9వజోన్ ఆటల పోటీలు సోమవారం ఘనంగా ముగిసాయి శుక్రవారం హత్నూరలోని గురుకుల పాఠశాలలోని మైదానంలో ప్రారంభమైన ఆటపోటీలలోసంగారెడ్డి, వేద్చల్, రంగారెడ్డి జిల్లాల 11పాఠశాలలకు చెందిన 925 మంది విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గోన్నారు. వాలిబాల్,ఖోఖో, ఫుట్‌బాల్, వాలీబాల్,కబడ్డీ, టెన్నికాయిట్, హైండ్‌బాల్ విభాగాలలో పోటీలను నిర్వహించారు. ముగింపు కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎస్ డబ్ల్యూఆర్ఇఐఎస్ డిప్యూటి సెక్రెటరి ప్రమీళనాయక్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యాక్రమంలో హత్నూర గురుకుపాఠశాల ప్రిన్సి పాల్ సుధాకర్,కళాశాల ప్రిన్సిపల్ వివేకానందా, ఆయా పాఠశాలలో ప్రిన్సిపల్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రమీళనాయక్

# కాంగ్రెస్ గెలిస్తే ఏ పథకం కావాలన్నా ఢిల్లీకి పోవాల్సిందే..

**కాంగ్రెస్‌ను జనం నమ్మే పరిస్థితిలో లేరు**
**- కాంగ్రెస్ నుండి టీఆర్ఎస్‌లో చేరిన 500 మంది కార్యకర్తలు**
**మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**నిజాంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త ః** కాంగ్రెస్ గెలిస్తే ఏ పథకం కావాలన్నా ఢిల్లీకి పో వాల్సిందే అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మం డల కేంద్రంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనకు రాజకీయ బిక్ష పెట్టింది ఉమ్మడి నిజాంపేట మండలాల వారేనని, కాంగ్రెస్‌కు రాజీ నామా చేసి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు అని పార్టీలో చేరిన అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కాంగ్రెస్ కోసం కష్టపడ్డ తిరుపతిరెడ్డి గడపగడపకు తిరి గితే సభ్యత్వం లేని వ్యక్తికి ఢిల్లీ నుండి టికెట్ వచ్చిందని, కాంగ్రెస్ అంటేనే కుర్చీల కోసం కొట్లాటనని అన్నారు. గతంలో రెండు దఫాలుగా ఎమ్మెల్యే చేసిన వ్యక్తి ఏం అభివృద్ధి చేశాడని మళ్లీ 13 సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చాడని, అసలు ఎలాంటి రాజకీయ జ్ఞానం లేని వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. 2014 ముందున్న తెలం గాణలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని రాష్ట్రం వచ్చాక అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని ముఖ్యంగా కాళేశ్వరం నీళ్లు నిజాంపేట మండలానికి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. నిజాంపేట నూతన మండల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పిహెచ్‌సి హాస్పిటల్ ఏర్పాటు అయిందని తెలంగాణ ప్రభుత్వంలో ఎన్నో సం క్షేమ పథకాలు ప్రవేశపెట్టామని రైతు భీమా, రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పించన్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. అదే విధంగా ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేకూర్చే విధంగా ఉందని, ముఖ్యంగా 400 రూపాయలకు సిలిండర్ ఇవ్వడం, 15 లక్షల ఆరోగ్య భీమా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయని అన్నా రు. అనంతరం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి వచ్చిన సుమారు 500 మందికి జిల్లా ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు, ఎంపిటీసీ లహరి కృష్ణారెడ్డి, రైతుబంధు అధ్యక్షు డు సంపత్, పిఎసిఎస్ చైర్మెన్‌లు అందె కొండల్‌రెడ్డి, పప్పుల బాపురెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రెడ్డి, అబ్దుల్ అజీత్, రంజిత్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, లింగంగౌడ్, ఫాజిల్, లక్ష్మణ్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హఠావో..తెలంగాణ బచావో

### మాజీ మంత్రి, హౌరాద్ బిజెపి ఎమ్మెల్యే ప్రభు చవాన్


విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హౌరాద్ బిజెపి ఎమ్మెల్యే ప్రభు చవాన్

**జహీరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంతో విఫలమైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును అధికారం నుంచి దించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, హౌరా బిజెపి ఎమ్మెల్యే ప్రభు చౌవాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని బసవ మండపంలో జిల్లా బిజెపి అధ్యఓఉలు నరేందర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభు చౌవాన్ మాట్లాడుతూ తెలంగాణలో అవినీతి కుటుంబ పాలన సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పథకాలను ప్రవేశ పెట్టి (దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగులకు భృతి, దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూం తదితర) అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణలో అప్పుల తెలంగాణగా, తాగుబోతుల తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని విచారం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక రోగులు నిత్యం అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని దూసించారు. కర్మాగారాల్లో స్థానికుల కాకుండా పాలకులు పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తూ నిరుద్యోగ సమస్య పెరిగేలా చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కేసిఆర్ హఠాలో తెలంగాణ బచావో నినాదంతో బిజెపి ఎన్నికల్లో ప్రచారం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ వసంత్, అసెంబ్లి ప్రబారి నటరాజన గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్ మహేందర్, నౌబాద్ జగన్నాథ్, అసెంబ్లి కన్వీనర్ జనార్థన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింతల్ ఘట్ సుధీర్‌కుమార్, కిసాన్ మోర్చా, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సుదీర్ బండారి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున్‌పాటిల్, అనిల్ పాల్గొన్నారు.

# కెసిఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే తెలంగాణాను తాకట్టు పెట్టడం ఖాయం

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**నర్సాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్ళి అధికారంలోకి వస్తె తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టడం ఖాయమని గతంలో కెసిఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడ అమలు చేయలేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు.సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో బిజెపి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరవ్వగా ఈశ్వర్ సింగ్ ఠాగూర్, మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బిజెఇపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, సింగాయిపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను ఏఒక్కటి కూడ అమలు పరచలేదని అన్నారు. మళ్ళి ఆయన ఎన్నికల్లో గెలువడం కోసం కొత్త హామీలను ప్రవేశ పెట్టి మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడని చెప్పుకుంటు నర్సాపూర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గాలకు దవఖానాలు వచ్చాయె తప్ప డాక్టర్లు మాత్రం గజ్వేల్, సిరిసిల్ల , సిద్ధిపేట నియోజకవర్గాలకు వెళ్ళారని అన్నారు.రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ఇతర నియోజకవర్గాలపై పెత్తనం చెలాయించకుండా వచ్చె ఎన్నికల్లో సిద్ధిపేటకు పరిమితమయ్యేలా చూడాలన్నారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించి నర్సాపూర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, సింగాయిపల్లి గోపి,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్,బిజెపి రాస్రటన నాయకులు నియోజకవర్గ ఇంచార్జీ వాల్దాస్ రాధా మల్లేస్‌గౌడ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్,రమేశ్‌యాదవ్,కౌన్సి లర్‌లుబుచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్,సతీష్‌యాదవ్,బాల్‌రెడ్డి, ఎరుకలి యాదగిరి, విస్తారక్ శ్రీకాంత్,బిజెపి సీనియర్ నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జులు,భూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

# వైద్యోనారాయణోహరీ !?

**రోజుల్లో మూడు నెలల కడుపా...!**
**డాక్టర్,ల్యాబ్ యాజమాన్యం మాయాజాలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నిజం**

**హుస్నాబాద్‌రూరల్,అక్టోబరు16,ప్రభాతవార్త**

ఆపదలో ప్రాణం పోసేవాడు దేవుడు అంటారు అలానే చేయిచూసి రోగం కనిపెట్టి ముదరకుండా మందులిచ్చి ఆదుకునేవారు కూడా దేవునితో సమానం అంటాం.అలాగే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఒక ఆసుపత్రిలో ఒక మహిళ పరీక్షించుకువెళ్ళి తన సమస్యను చెప్పుకోగాచేయిచూసి రోగాన్ని నిర్ధరించే సత్తా కలిగిన వైద్యుడు కూడా మరో పరీక్షలపై ఆధారపడి రోగిని ఇద్దందులకు గురి చేసిన వైనం వెలుగుచూసింది.వివరాల్లోకి వెళితే హుస్నాబాద్ మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ ఉద్యోగిని గత మూడు నెలల క్రితం పట్టణంలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో గర్భనిర్ధారణ పరీక్ష కోసం వెళ్లగా పరీక్షించిన డాక్టర్ ఒక ల్యాబ్‌కు పరీక్షకు పంపించగా వచ్చిన రిపోర్టులో తనకు గర్భమే లేదని గ్యాస్ ప్రాబ్లం వల్ల గర్భం వచ్చినట్లు అనిపించి ఉండవచ్చని మందులు రాసి ఇంటికి పంపించారు. మందులు వాడుతున్న తాను మరుసటి నెలలో వాడుతున్న మందులతో తనకు తల తిప్పడం వాంతులు అవుతున్నాయని సోమవారం అంటే దాదాపు 20 రోజుల తర్వాత మళ్లి ఆసుపత్రికి వెళ్తే తనకు మళ్లీ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ తనకు మూడు నెలల దాటిన గర్భం ఉందని అసలు విషయం చెప్పడంతో ఖంగుతింది.అసలే ప్రభుత్వ ఉద్యోగి, ఇది వరకే ఇద్దరు పిల్లలుసైతం ఉన్నారు.తనకు గర్భం ఉంటే వచ్చిన మొదట్లోనే తీసేయాలని చెప్పినా గర్భమే లేదని ఎలా చెప్పారని వాదించగా సంబంధిత డాక్టర్ ల్యాబ్ వారికి ఫోన్ చేసి రిపోర్టు ఎలా తప్పుజరిగిందో ఆరా తీయగా ముందు స్కానింగ్ తీసినప్పుడు అసలైన డాక్టర్ లేరని అందులో పని చేసేవారు తప్పుడు రిపోర్టు ఇచ్చి ఉంటారని విషయం బయటికి పొక్కకుండా ఏదో ఒక్కటి చెప్పి వారిని పంపిచాలని డాక్టర్‌ను కోరినట్లు తెలుస్తోందని బాధిత ఉద్యోగి తన ఆవేదనను ప్రభాతవార్త ఎదుట వెల్లబోసుకుంది. ఇదిలా ఉండగా వైద్యురాలు రోగిని పరీక్షించి కడుపులోని కదలికలు తెలుసుకుని నిరా ధ్రరించుకోవాల్సి అవసరం ఉండగా కేవలం పరీక్ష కేంద్రంపై ఆదారపడి రోగికి ఏమి లేదని చెప్పడంపై బాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో డాక్టర్‌తో పాటు పరీక్ష కేంద్రం నిర్వహ కులపై తగు చర్యలు తీసుకోవడంతో పాటు తనకు న్యా యం చేయాలని బాదితులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విష యంలో వారు కోర్టును సైతం ఆశ్రయించనున్నట్లు వెల్లడించారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**మిరుదొడ్డి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలోని గుదులను మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్ర వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మౌలిక వసతులు కల్పించాలన్నారు. అమె తహశీల్దార్ గోవర్ధన్, ఎంపిడిఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఫహీం, ఎస్ఐ నరేష్, కారోబార్ కుమార్‌తో పాటు అంగన్‌వాడీలు, అశా కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎస్పీ రూపేష్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఈ నెల 21న) (ఫ్లాగ్ డే)ను పురష్కరించుకుని జిల్లా పరిధిలోని విద్యార్థులు, యవతకు ఔత్సాహిక ఫోటో గ్రాఫర్‌లకు, ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ ఫ్లాగ్‌డేను పురష్కరించుకుని పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహించడం జరగుతుందన్నారు. పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఈ మధ్య కాలంలో తీసని 3 ఫోటోలు,తక్కువ నడివి గల (3 నిమిషాలు)గల షార్ట్ ఫిల్మ్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కొరకు ఈ నెల 22వ తేదీ లోపు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సంబందిత షార్ట్ ఫిల్మ్ పెనటన డైవను, ఫోటోలను పోలీసు పిఆర్‌ఓకు అందచేయాలన్నారు. ఈ నెల 22వ తేదీ లోపు షార్ట్ ఫిల్మ, ఫోటోలను అందచేయాలని ఎస్‌పి రూపేష్ వివరించారు. గత సంవత్సరం అక్టోబరు 2022 నుంచి ఇప్పటి వరకు తీసిన ఫోటోలను మాత్రమే పంపాలన్నారు. పూర్తి వివరాలకు పిఆర్‌ఓ 8712539040ను సంప్రదించాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తుంది

### రాంపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మైనంపల్లి


రాంపూర్ గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారం మొదలు పెడుతున్న మైనంపల్లి రోహిత్, హన్మంతరావు

**నిజాంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త ః** బీఆర్ఎస్ పార్టీ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. ఈ మేరకు సోమవారం రోజు నిజాంపేట మండలంలోని రాంపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఈశాన్యం మూలైనటువంటి రాంపూర్ గ్రామం నుండి ప్రచార కార్యక్రమం మొదలు పెడుతున్నామని, టీఆర్ఎస్ పార్టీ పథకాల పేరిట ప్రజలను మభ్యపెడుతుందని చేసిన పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకుండా ఆత్మహత్యలకు తీసుకువస్తుందని అన్నారు. మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని టీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. కార్యకర్తలకు భయభ్రాంతులకు గురిచేస్తే భయపడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, రాంపూర్ ఉపసర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాత్రిక మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, నసీరుద్దీన్, రమావత్ వినోద్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, లక్ష్మాగౌడ్, అదె స్వామి, సులేమాన్, నరేందర్, సామల మహేష్, బోయిని చంద్రం, కాకి రాజయ్య, పంజా శ్రీనివాస్, జాల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ.. రూ.9లక్షల జప్తు

**రామచంద్రాపురం, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ కూయడంతో ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతోంది. నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరులోని ఇక్రిశాట్, రామచంద్రాపురం వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో సోమవారం ఎలాంటి పత్రాలు లేకుండా ఎన్నికల ఆదేశాలను ఉల్లంఘిస్తూ తరలిస్తున్న 8లక్షల 80వేల 430 రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల కమీషన్ కమిటికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు





మొదటిరోజు దేవి నవరాత్రి పూజల్లో పాల్గొన్న గొట్టిముక్కల పాండురంగారావు, వెస్ట్ మారేడ్‌పల్లి 2 బిహెచ్‌కె కాలనీలో దసరా శరన్నవరాత్రి అమ్మవారి వేడుకల్లో పూజలు చేస్తున్న మొండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పాండురంగ నాయక్ దంపతులు,

# ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

### అమ్మవారికి ప్రత్యేక పూజలు

**మూసాపేట..** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన ఉన్నప్పుడే ప్రశాంతత ఉంటుందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రామాలయం దేవాలయం దగ్గర నిర్వహించిన మొదటి రోజు దుర్గమాత పూజల్లో గొట్టిముక్కల పాండురంగారావు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు గొట్టిముక్కల పాండురంగారావును ఘనంగా శాలువాతో సన్మానించారు. యూత్ సభ్యులు, మండప నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సేవాభయ సేవా సంఘ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు

**సంజీవరెడ్డి నగర్..** ఎస్సార్‌నగర్ సేవాభయ సేవా సంఘ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 27వ శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బాలా త్రిపురసుందరి అమ్మవారి అలంకరణలో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో తెలంగాణ రాష్ట్ర అదనపు రవాణా శాఖ కమీషనర్ జె.పాండురంగ నాయక్ దంపతులు, జిహెచ్‌ఎంసి ఈఈటి మోహన్ సింగ్, గణేష్‌తో పాటు నిర్వాహకులు దిశా కమిటీ సభ్యులు పి.చరణ్‌సింగ్, రాజేష్ జాదవ్, వి.రాజ్‌కుమార్, ఓంప్రకాష్, రాజ్ కుమార్ జాదవ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్‌మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్‌సింగ్

**అఫ్జల్‌గంజ్..** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిన్న బజార్ కబూత్‌ర్‌ఖానా సమీపంలోని బాలభక్తవీర్ హన్‌మాన్ మందిరం అవరణలో ఉన్న అమ్మవారికి పూజలు చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ చైర్మన్ మురళీ మోహన్‌సింగ్, పాతనగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్దలతో పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో మాతా జాగరణలు, భజనలతో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గాను ప్రణాళికలు చేస్తున్నారు. బేగంబజార్, గౌలిగూడ, గోషామహల్, చాక్నవాడి ప్రాంతాలలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు. పురానాపూల్ స్వామివివేకనందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఉదయం, రాత్రి వేళ్లలో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ అమ్మవారికి కుంకమార్చన పూజలను చేశారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణి చేస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఆలయాలలో కూడా దసర శరన్న నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్దలమధ్య జరుగుతున్నాయి.

## సేవారత్న నేషనల్ అవార్డు



అవార్డును అందుకుంటున్న తేరుపల్లి సునంద

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గాను సేవారత్న నేషనల్ అవార్డులను ప్రకటించింది. దీంతో కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన మజ్లిస్ పార్టీ ప్రశాంత్‌నగర్ ఏరియా అధ్యక్షురాలు తేరుపల్లి సునంద అవార్డును అందుకున్నారు. న్యూ ఢిల్లీలో జరిగిన ఆల్‌ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమ నియన్ చేతులమీదుగా ఆమె ఈ అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా తేరుపల్లి సునంద మాట్లాడుతూ.. సేవారత్న నేషనల్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తుండడం తోనే ఈ అవార్డు వరించిందన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



వనిత మహిళా డిగ్రీకళాశాలలో బతుకమ్మ సంబరాలను ప్రారంభిస్తున్న కళాశాల చైర్మెన్ డాక్టర్.కె.నరేశ్, డైరెక్టర్ కె.లావణ్య నరేశ్, ఫంక్షనల్ డీన్ మౌనిక, ప్రిన్సిపల్ ఆర్.రాజయ్య

కుత్బుల్లాపూర్, అక్టోబరు 16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టిందిపేరుగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని వనిత మహిళా డిగ్రీ కళాశాల చైర్మెన్ డాక్టర్.కె. నరేశ్ అన్నారు. చింతల్ డివిజన్ శ్రీసాయి కాలనీలో గల వనిత మహిళా డిగ్రీకశాశాల విద్యార్థులు ఆర్.రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో కశాశాల డైరెక్టర్లు కె.లావణ్య నరేశ్, ఫంక్షనల్‌డీన్ మౌనికతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. నరేశ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డప్పటినుండి బతుకమ్మ పండుగ ప్రాధాన్యత ప్రపంచానికి తెలిసినా అనాధిగా బతుకమ్మ వేడుకలు తరతరాల నుండి తెలంగాణ జీవనవిధానంలో మమేకమైందన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు నిర్వహించిన పాటలతో కళాశాల ప్రాంగణం కేరింతలతో మారుమ్రోగింది.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### మహ్మద్ ఫిరోజ్‌ఖాన్

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆపార్టీ నాంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెబుతూ 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగించారని ఆరోపించారు. తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమావ్యక్తం చేశారు. నాంపల్లి నియోజకవర్గం బోజగుట్ట శివాజీనగర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రవి, నర్సింహులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌ఖాన్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల కు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీపై తెలంగాణ ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. శివాజీనగర్ నుంచి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మహేష్, డివిజన్ ఇన్‌చార్జ్ బాబాగౌడ్, వెంకటేషం, జాన్‌కెనడీలు ఉన్నారు.

## కంటోన్మెంట్‌లో మాదిగలకు అన్యాయం : ఇటుక శ్రీ కిషన్ మాదిగ

అడ్డగుట్ట, అక్టోబర్ 16 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపీల నుంచి మాదిగలకు టికెట్లు కెటాయించకపోవడం అన్యాయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగ తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ ఉపకులాల్లో మాదిగల జనాభా అత్యధికంగా ఉందన్నారు. అదే విధంగా కంటోన్మెంట్‌లో 60 వేల మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నర్సింహ్మా, మాదిగ సి.హెచ్.అంజమ్మ మాదిగ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కాషాయ జెండా ఎగురేస్తాం

### కర్నాటక బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తి



రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన కర్నాటక రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

నార్సింగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఈ అసెంబ్లీ ఎన్నికలలో కాషాయం జెండాను ఎగురవేసి తీరుతామని కర్నాటక బిజెపి ఎమ్మెల్యే రాంమూర్తి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన రాంమూర్తి మణికొండ మున్సిపల్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి ఇంట్లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, అధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్లు శ్వేత, వందన, శ్రీకాంత్ స్వామి, కో ఆప్షన్ సభ్యులు సిద్దప్ప, లక్ష్మీ, సీనియర్ నేతలు రాఘవరెడ్డి, ఇందిరా, శివకుమార్, నర్సయ్య, రవికాంత్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మోడీ అమలు చేస్తున్న సంక్షమాభివృద్ధి పతకాలు గడప గడపకు తీసుకెళితే ప్రజలంతా బీజేపీకి ఓట్లేసి తీరుతారన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోతే మనం వెనుకబడిపోతామన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభం



నల్లపోచమ్మ గుడి వద్ద పూజలు, మహిళల మంగళహారతుల అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 16 ప్రభాతవార్త : ఈ ఎన్నికల్లోనూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. తెలంగాణ బిఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ కొడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సోమవారం రామంతాపూర్ టివీ స్టూడియో వద్దగల నల్లపోచమ్మ గుడి వద్ద ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ మహిళల మంగళహారతుల అనంతరం పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానికులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీ మీదుగా బాపునగర్, ఒవైసీ నగర్, చెన్నారెడ్డినగర్ తదితర బస్తీలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు పెద్ద పీట వేశారని అదే అంశాన్ని ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ వివరించారు. ఈ ప్రచారంలో మహిళల నుంచి అనూహ్యామైన స్పందన వచ్చిందన్నారు. మహిళల నుంచి వస్తున్న స్పందన ద్వారా సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ విజయం తప్పకుండా సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబర్‌పేటలో తాను చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తన గెలుపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బి.వెంకటరెడ్డి, ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, గెల్వయ్య, బ్రాహ్మాచారి పాల్గొన్నారు.

## ప్రజలందరికి సమానస్థాయిలో ఆహారం అందాలి

### అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.విద్యాసాగర్



నీరు ఆహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: ప్రజలందరికీ సమానస్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకుని అందుకు తగినట్లుగా మంచి వ్యవసాయ విధానాలు ప్రమోట్ చేయాలని జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.విద్యాసాగర్ అన్నారు. ఈమేరకు సోమవారం వరల్డ్‌ఫుడ్ డే సందర్భంగా బంజారాహిల్స్ విరించిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టర్, అవగాహన కార్యక్రమానికి మహిళా వాణిజ్యవేత్త ప్రవీణనాయుడు, పుడ్‌టెక్నాలజిస్ట్ డా.మోహన్‌పొలిపాక తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నీరే జీవితం, నీరే ఆహారం అన్న అంశంపై చర్చించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ మనం ఆహారం ఉత్పిత్తిలో స్వయం సమృద్ధి సాధించినప్పటికీ దానికి కొనసాగించడం ఎంతో అవసరం అన్నారు. అందుకోసం ప్రజలు, సమాజం ఇరువురూ కలిసి మంచి వ్యవసాయ ఉత్పత్తి విధానాలపై పనిచేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. ప్రవీణ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో రోజుకు 6.9 మిలియన్ ప్రజలు ఆకలితో చనిపోతున్నారన్నారు. అయినప్పటికి వినియోగించే ఆహారం 30శాతం వృధాకావడం బాధకలిగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సాయి రవిశంకర్, వైస్ చైర్మన్ సత్యనారాయణ, డైటీషియన్ అపర్ణ నెమలికంటి వివిధ కళాశాలల విదాయర్థులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబురాలు



చిక్కడపల్లి, అక్టోబరు 16 ప్రభాతవార్త: రామ్‌నగర్ కాకతీయ స్కూల్స్ అధినేత గోకా నవీన్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మసంబురాలు అంబరాన్ని అంటాయి. విద్యాసంస్థల అధినేత గోకా నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజు, అడ్మిన్ జ్యోతి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, డివిజన్ పార్టీ నేతలు ముదిగొండమురళీ, ఎర్రంశేఖర్, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, రజనీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. విద్యార్థినులు పెద్దసంఖ్యలో చేరుకుని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రామాయణ్‌మేళా ప్రారంభం



బేగంబజార్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: భారతీయ సంస్కృతి ప్రాశస్త్యాన్ని తెలిపే ఇతిహాసాలు, ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాజస్థాన్ ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్ నారాయణ అగర్వాల్, మేళా చైర్మన్ గోవింద్ రాఠిలు తెలిపారు. దేవిశరన్ననవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని రాజస్థాన్ ప్రగతిసమాజ్, ఎగ్జిబిషన్‌సొసైటి సంయుక్త ఆద్వర్యంలో రామాయణ్‌మేళా, గర్బాదాండియా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఘట్టం స్థాపనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలు ఈ నెల 24వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి ప్రతినిధులు, సత్యంమార్గం, వి.హన్‌మంత్‌రావు, కోశాధికారి చరణ్‌జిత్‌సింగ్, వినయ్‌కుమార్, మేళా ప్రతినిధులు గిర్‌దర్‌లాల్‌డాగా, సుమి త్‌రాఠి, మనోజ్ జైస్వాల్ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారి జాగరణలో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్ కుమార్ యాదవ్

బేగంబజార్, అక్టోబర్ 16ప్రభాతవార్త: దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలు ఏ వీధి చూసినా ఏవాడ చూసిన అమ్మవారి పాటలు, పూజల కళకళాలాడుతున్నాయి. పరిసర ప్రాంతాలు అధ్మాత్మిక ప్రభావం కనిపిస్తున్నాయి. బేగంబజార్‌లో జరిగిన మాతా జాగరణ పూజ కార్యక్రమంలో గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ యువ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశీష్‌కుమార్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు.

### కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిపై ఫిర్యాదు

మెహిదీపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హాజ్రిపై నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్‌కు ఫిర్యాదు చేశారు. కార్వాన్ సెగ్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిని వెంటనే మార్చాలంటూ వినతిపత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమాలలో ఏనాడు పాల్గొనని వ్యక్తిని కార్వాన్ అభ్యర్థిగా ప్రకటించాని వివరించారు. ఎన్నికలు రాగానే కొందరు నాయకులు పైరవీరులు చేసుకొని టీకెట్ తెచ్చుకుంటున్నారని, దీంతో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## 6 గ్యారంటీల పథకాల ప్రచారం ముమ్మరం



ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బంజారాహిల్స్‌లోని గౌరీ శంకర్ కాలనీ రోడ్ నెంబర్ 11లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయ రెడ్డి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఖైరతాబాద్‌లో ఆరు హామీల కార్యక్రమాల కోసం ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారాన్ని ముమ్మరం చేశారని, ఆరు హామీల గ్యారంటీని ప్రజలకు, సమాజానికి చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఉద్యమ నేత ఆర్వీమహేందర్‌కుమార్

గోషామహల్, అక్టోబర్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ మంత్రి కెటిఆర్‌ను ఉద్యమ నేత, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ కలిశారు. తాను 2001 నుంచి ముఖ్యమం త్రి కెసిఆర్‌నునమ్ముకున్నట్లు తెలిపినట్లు చెప్పారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆర్వీ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి

### వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పాఈర్ట ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్‌నగర్ బస్తీ నుండి ప్రారంభమైన ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 64వ రోజు పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథాకలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఆదరణ పెరిగిందని, ఈ ఎన్నికల్లో కారు పార్టీని బోల్తా కొట్టించి కమల వికసిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, ఉదయ్, కంచి మహేందర్, రామ్మోహన్, ప్రమోద్, బానేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రేవప్ప, నరేష్, బ్రహ్మాం, గోపాల్, నాగేష్, తులసి, కార్తిక్, సాయి, అర్జున్, అస్లాం చింటూ, శ్రీను, బి.శ్రీను, అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి: బిఎల్ఆర్



ఇంటింటికి బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేస్తున్న అభ్యర్థి బిఎల్ఆర్

నాచారం, అక్టోబర్ 16 ప్రభాతవార్త: బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్ ఆద్వర్యంలో ఇంటింటింటి బీఆర్ఎస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి లక్ష్మారెడ్డి పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారంలో ముందుకెళ్లారు. బీఎల్ఆర్ రాఘవేంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచమ్మ టెంపుల్ ఫేస్ టూ కాలనీవాసులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా వారికి బిఎల్ఆర్ కృతజ్ఞులు చెప్పారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల మారయ్య, మీసాల యాదగిరి, బీసీసెల్ అధ్యక్షులు విఠల్ యాదవ్, సాయిజన్ శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయి

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



పార్టీల కార్యకర్తలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, అక్టోబర్ 16, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో దాదాపు వంద మంది యువత వేరు వేరు పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరారు. వారందరినీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో మూడవసారి అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహా, స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, నాయకులు రాంచందర్, విద్యాసాగర్, రాజశేఖర్‌గౌడ్, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు: కెఎ పాల్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త : తనను సీఎంను చేస్తే సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని స్వర్గంలా మారుస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్న సిఎం కెసిఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేయలేని ప్రభుత్వం.. మళ్ళీ ఇప్పుడు మేనిఫెస్టో విడుదల చేసి అన్ని వర్గాల ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలు తనకు మద్దతుగా ఉండాలని కోరారు. సికింద్రాబాద్ తుకారాం గేట్‌లోని మాంగర్ బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

## సమర్థవంతంగా సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



తెలంగాణ సిఎం కేసీఆర్ చేతుల మీదుగా రాజేంద్రనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు బీఫాం అందుకుంటున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, అక్టోబర్ 16 ప్రభాతవార్త : తెలంగాణ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తోలుకంటి ప్రకాశ్‌గౌడ్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు "బిఫాం" అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ సమర్థవంతంగా అమలు చేసిన సంక్షేమ పతకాలు, అభివృద్దే బిఆర్ఎస్‌కు "హాట్రిక్" విజయాన్ని అందిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆసరా పించన్లతో వృద్దులకు పెద్ద కొడుకులా, కళ్యాణలక్ష్మీతో యువతులకు మేనమామగా, కేసీఆర్ కిట్లతో నవజాత శిశువులకు తాతయ్యగా రైతు బంధు, రైతు భీమా పతకాలతో అన్నదాతలకు ఆపద్బాంధవుడిగా ఇలా అన్ని రంగాల ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ కొలువై ఉన్నారని తెలిపారు. ఏడు దశాబ్దాల సమైక్య పాలనలో తెలంగాణ మాగాణులన్నీ బీడు, బంజరు భూములుగా ఉండేవని, స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ భారీ నీటి ప్రాజెక్టులు నిర్మించడంతో కోటిన్నర ఎకరాల తెలంగాణ భూములన్నీ సస్య శ్యామలంగా పచ్చటి పంటలతో అలరారుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేకు బీఫాం ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తలారి మల్లేష్ ముదిరాజ్, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, మణికొండ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, బండ్లగూడ, మణికొండ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, బుద్దోలు శ్రీరాములు, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 7వ వార్డులో బిజెపి ప్రచారం



7వ వార్డు శ్రీరామ్ నగర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకురాలు సుస్మిత తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 16 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్ రావ్ 7వ వార్డులోని వంగపల్లి గార్డెన్, శ్రీరామ్ నగర్ కాలనీ ఇంటింటికి తిరుగుతూ బొట్టు కార్య క్రమం, పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు కనకరాజు, భాగ్య, దయానంద్, అనురాధ, భువనేశ్వరి, మల్లేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెల్లో గుబులు

## ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



**గజ్వేల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో సిఎం కెసిఆర్ అద్భుతమైన మేనిఫెస్టోను విడుదల చేశారని, ఈ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెల్లో గుబులు పుట్టుకుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లోని నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని, పేద వర్గాలను ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసమే అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళల పేరిట అర్హులైన వారికి రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పేరుతో నెలకు రూ.3వేలు, ఆసరాపెన్షన్లు విడతల వారీగాపెంచడం తదితర పథకాలను ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. గతంలో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ రూ.2 లక్షల 116కు పెంచడం, రైతుబంధు ఎకరానికి రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. ఇంత మంచి మేనిఫెస్టో విడుదల చేసిన సిఎం కెసిఆర్‌కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకియొద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, నాచారం మాజీ ఛైర్మన్ కొట్టాల యాదగిరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరిస్తున్న అధికారులు

## పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరణ

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** శ్రీరాంసాగర్ వరద కాలువతో పాటు గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణాలకు నూతనంగా పర్యావరణ అనుమతుల నేపథ్యంలో పర్యావరణంపై ప్రజాభిప్రాయం సేకరించేందుకు సోమవారం మండలంలోని పోతారం(ఎస్) శుభంగార్డెన్‌లో గౌరవెల్లి ప్రాజెక్టు విషయంపై పర్యావరణ అనుమతులపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సిద్దిపేట అడిషనల్‌కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ కుమార్ పతాక్,ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ శంకర్,ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాములుతో పాటు గుడాటిపల్లి భూనిర్వాసితులు ,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రాజేందర్



జాతీయ అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న బుర్ర రాజేందర్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ బహుజన సాహిత్య అకాడమి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఇటీవల ఎంపికై సోమవారం ఢిల్లీలో జరిగిన జనరల్ ఇండియా బహుజన రైటర్స్ నాలుగవ నేషనల్ హాల్‌లో అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రమణ్యం నుంచి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా ప్రైవేట్ ఉపాధ్యాయునిగా విశిష్ట సేవలు అందిస్తూ అంచలంచలుగా ఎదిగి పాఠశాలను ఏర్పాటు చేసుకున్నారని ఆయన కష్టాన్ని గుర్తించిన అకాడమి ఆయనను జాతీయ అవార్డుకు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బుర్ర రాజేందర్ తనకు అవార్డు అందించిన అకాడమికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఢిల్లి కేబినెట్, ఢిల్లి సోషల్ వెల్ఫేర్ లేబర్, ఎంప్లాయ్‌మెంట్ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్, ఢిల్లీ ఎమ్మెల్యే విశేషరవితో పాటు అకాడమి జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## అపోలో కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

**హుస్నాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త :** పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు చేసి అందరిని అలరించారు. అనంతరం ఇటీవల కళాశాలలో నిర్వహించిన వివిధ రకాల క్రీడల్లో విజేతలుగా నిలిసినవారికి కమిషనర్ రాజశేఖర్ యాజమాన్యం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేముల అంజయ్య, గిరిజనమోర్చ జిల్లా అధ్యక్షులు మోహన్‌నాయక్, జిల్లా విద్యార్థి సంఘం నాయకులు జేరిపోతుల జనార్ధన్, దాసరి ప్రశాంత్, అధ్యాపకులు మమత, లింగాల ప్రవీణ్, ప్రసాద్, సుజాత, అఖిల, అధ్యాపకేతరులు గుగులోతు శేఖర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



తాళ్ళ నరేష్‌గౌడ్‌కు బిఆర్ఎస్ కండువా కప్పుతున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో 13వ వార్డుకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, కౌన్సిలర్ సమీర్, నాయకులు గుంటుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినిలు

**గజ్వేల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** విజేత డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలను విద్యార్థినిలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆట, పాటలు, నృత్యాలతో హోరెత్తించారు. అలాగే బతుకమ్మలను తయారుచేసిన విద్యార్థినిలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల యాజమాన్యం అందజేశారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ఉమాదేవి, ప్రిన్సిపాల్ చిన్నరాములు, రాంచంద్రారెడ్డి, నర్సింలు, రాధాకృష్ణ, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలకు దిక్కులేదు..కొత్త హామీలా...!?

### -బిజెపి నియోజకవర్గ అధ్యక్షురాలు కర్ణకంటి మంజులరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండానే బిఆర్ఎస్ పార్టీ కొత్త హామీలు ఇవ్వడం హాస్యస్పదంగా ఉందని బిజెపి నియోజకవర్గ నాయకులు కర్ణకంటి మంజులరెడ్డి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హామీలతో ప్రజలకు ఒరిగేదేమి లేదన్నారు. 2014లో ఇచ్చిన హామీలకు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. 2014 ఎన్నికల సమయంలో రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి దళితుడే ఉంటాడని చెప్పి అధికారం వచ్చిన తర్వాత గద్దెనెక్కి కూర్చొని ఉన్న దళిత మంత్రులను అవమాన పరచడంతోపాటు మంత్రివర్గం నుండి తొలగించిన ఘనత కెసిఆర్‌కె దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, అక్కన్నపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి, చిగురు మామిడి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు కందుకూరి సతీష్, సంపత్, సమ్మయ్య, నర్సయ్య, రమేష్, పోలోజు రవిందర్, ఆకోజు అరుణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంజులరెడ్డి



పార్టీ కండువా కప్పుతున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి : ఎంపి

**దుబ్బాక, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని రజినీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంపీ, దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డితోపాటు 1000మందికిపైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే మరోసారి బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెడుతుందన్నారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారన్నారు. సీఎం కేసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోలో అభివృద్ధికి సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముచ్చటగా మూడోసారి కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. మాయ మాటలు చెప్పే వారిని నమ్మద్దని, మాయ మాటలు చెప్పిన రఘునందన్ రావు గద్దెనెక్కారని విమర్శించారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర రావు, సోలిపేట సతీష్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట నరసింహా రెడ్డి, తీపి రెడ్డి, మహేష్ రెడ్డి, గన్నె భూమి రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జిడిపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబానికి పరామర్శ

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) అక్టోబర్ 16, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ ఎంపిటిసి కనకయ్య తండ్రి బొల్లారం పోచయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, లు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగడ సానుభూతి తెలిపారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, జడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవీ, నాయకులు కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, స్థానిక మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

## మహంకాళి అమ్మవారికి పుష్పార్చన

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 16(ప్రభాతవార్త):** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గజ్వేల్ పట్టణంలోని మహంకాళి ఆలయంలో సోమవారం అమ్మవారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ పూజారి నందబాలశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

## శ్రీగాయత్రి మాతగా దర్శనమిచ్చిన శ్రీవిద్యాధరి అమ్మవారు

**వర్గల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీగాయత్రి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేదపండితులు విద్యాధరి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, ప్రత్యేక అలంకరణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకారాలు చేయించగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి, ఆలయ కమిటీ సభ్యులు, వేదపండితులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

**వర్గల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** అనారోగ్యంతో మరణించిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు. వర్గల్ మండలం సింగన్నగూడ గ్రామానికి చెందిన తాళ్ళ రాముగౌడ్ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న తునికిఖాల్సా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు సోమవారం రూ.లక్షా 11,500 ఆర్థిక సహాయం అందించారు. స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిహెచ్.నవీన్, కె.శ్రీనివాస్, వి.భాస్కర్, వి.సాయిబాబాగౌడ్, ఎ.నాగరాజు, కె.గోవర్ధన్, జి.మహేష్, వి.సాయి, ఈ.సుధాకర్, కళమ్మ, సునీత, శోభారాణి, విద్యులత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చేయూత

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:**

బాధిత కుటుంబాలకు పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మేన్ ద్యావరి విష్ణు అన్న యువసేన చేయూత నందించారు. పెద్దేముల్ గ్రామంలో అవ్వ పాండు మృతి చెందడంతో బాధిత కుటుంబా నికి రూ. 5 వేలు, బోయిని బిచ్చప్ప మృతి చెందడంతో అట్టి కుటుంబానికి రూ. 5 వేలు, పెద్దేముల్ ఎస్‌సి కాలనీకి చెందిన చింకి నర్సిములు అనారోగ్యంతో బాధపడుతున్నందున వారికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం విష్ణు అన్న యువసేన సభ్యులు రవి, కిరన్, శేఖర్, నరేష్, అరున్, చిన్న, శ్రీకాంత్, జమీర్, ఖాదర్, రమేష్, అనిల్, అశోక్, రాములు, రాజు తదితరులు అం దజేసారు. బాధిత కుటుంబాలకు ద్యావరి విష్ణు అన్న యు వసేన చేయూతనందించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

**యాలాల, అక్టోబర్ 16ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి లోబడి వ్యవహరించాలని ఆయన సూచించారు. సోమవారం యాలాల పోలీస్ స్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగ డిఎస్పీ ఎన్నికల నియమ నిబంధనలను అందరికీ వివరించారు. నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేలాచూడడం పోలీసులతోపాటు అన్ని రాజకీయపార్టీల నాయకులు, పౌరుల బాధ్యత అని ఆయన తెలిపారు.ఎన్నికలకు సంబంధిం చిన నియామాలుకేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిసోందన్నారు. అందరూ సహకరించి ఎన్నికలు సజావుగా,ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేలా చూడాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు రూరల్ సిఐ రాంబాబు,ఎస్ఐ అరవింద్,వివిధ పార్టీల నాయకలు,తదితరలు పాల్గొన్నారు.

## కొడంగల్ అసెంబ్లీ బరిలో ఎంఐఎం పార్టీ

**కొడంగల్,అక్టోబర్ 16ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానానికి ఎంఐఎం పార్టీ పోటీ చేయడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ త్వరలో ఎంఐఎం పార్టీ అభ్యర్ధిని అధిష్టానం ప్రకటిస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి ఎంఐఎం పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎండి.ముర్తుజా,షేక్ రుమాన్, ఎండి. అర్షద్, ముస్తాఫా, సర్తాజ్, అజార్,జఫర్‌ఖాన్,అబీద్,రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

**బెజ్జంకి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జయరాం, కొరిమి కనకయ్య, నరేష్ తదితరులు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీకి రాజీనామాలు చేసి మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, మానాల రవి, దోనే వెంకటేశ్వరావు, మాంకాల ప్రవీణ్, శరత్, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు ఫారం అందజేస్తున్న చింతల అశోక్‌రెడ్డి

**ములుగు, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం ములుగు మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన చింతల అశోక్‌రెడ్డి సోమవారం పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి పిట్ల రాంరెడ్డి, ప్రచార కమిటీ ఛైర్మన్ నీలం రమేష్‌లకు దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీ అధ్యక్షురాలు షర్మిలతో అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. షర్మిల సూచనల మేరకు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### - భోజ్యనాయక్ తండాలో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

**బషీరాబాద్,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**

మూడున్నర దశాబ్దాలుగా తాండూర్ ప్రాంతంలో రైతులకు సేవలు అందిస్తున్నామని, ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉన్నామని కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తమ ప్రత్యర్థి ఊహ తెలియని వయస్సులో ఉన్నప్పుడే తాండూర్‌లో పర్టిలైజర్, రైస్‌మిల్లు, ఆర్‌బిఎల్ పరిశ్రమలు నెలకొల్పి ఎంతోమందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపయోగపడ్డామని గుర్తు చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేద్దామని అన్నా రు.సోమవారం బషీరాబాద్ మండల పరిధిలోని బోజ్యనాయక్ తండాలో వందమంది గిరిజనులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. తాము నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు. అధికారపార్టీ బెదిరింపులకు భయపడవద్దని తండావాసులకు సూచించారు. దాడులకు, కేసులకు భయపెట్టాలని చూ స్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.నాలుగు నెలల క్రితం ప్రత్యర్థుల దాడికి గురై చేయి విరిగిన మహిళకు బిఎస్‌రెడ్డి పరామర్శించి. కొంత ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌నాయక్, గోపాల్‌నాయక్, జైసింగ్ శంకరప్ప, రాజవర్ధన్‌రెడ్డి, యాలాల్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## ముగిసిన జోనల్ స్థాయి క్రీడాపోటీలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామంలో ప్రిన్సిటన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన గురుకుల సాంఘీక సంక్షేమ పాఠశాలల 9 వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు సోమవారం ముగి శాయి. క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుకుల సాంఘీక సంక్షేమ పాఠశాలల కార్యదర్శి నవీన్ నికోల స్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో విజేతలుగా కావ డానికి నిరంతర సాధనతో విజయాలు సాధించవచ్చని అన్నారు. క్రీడా పోటీల్లో అండర్ 14 విభాగంలో నార్సింగ్ పాఠశాలకు చెందిన ప్రణవి, అండర్ 17 విభాగంలో చేవేళ్ల పాఠశాలకు చెందిన వైష్ణవి, అండర్ 19 విభాగంలో జగద్గిర్ గుట్ట పాఠశాల కు చెందిన హంస ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీవోలు నాగ కల్యాణి, రజిని, డీసీవో సుధాకర్‌లతో పాటు ఉపేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనారిటీ సెల్ అవుశాపూర్ గ్రామ అధ్యక్షుడిగా బడేసాబ్

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని అవుశాపూర్ కాంగ్రెస్ గ్రామ మైనారిటీ సెల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్ సోమవారం నాడొక ప్రకటనలో తెలిపారు. గ్రామ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా బడేసాబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్, వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎస్‌డీ. సర్దార్, కార్యదర్శిగా జహంగీర్, సంయుక్త కార్యదర్శిగా అమీర్, కోశాధికారిగా ఎస్‌డీ. ఇస్మాయిల్, సభ్యులుగా నజీర్, అసఫ్ అలీ, సికిందర్, కరీమ్, షరీఫ్, మోహిన్‌లను నియమిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షు డు కంచర్ల వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బి. బా స్కర్, ప్రధాన కార్యదర్శి భానుప్రకాశ్ గౌడ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

### - పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి

**పూడూరు. అక్టోబర్ 16, ప్రభాతవార్త :**

ఎన్నికల కమీషన్ విధించిన నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి హెచ్చరిం చారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జేకే ఫంక్షన్‌హాలులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవడానికి అన్ని పార్టీవారు సహకరించాలని కోరారు.సభలు,సమావేశాలు,ర్యాలీలు జరుపుకుంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,ఇరుపార్టీలవారు ఒకేరోజు కోరితే ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. ఎన్నికల కోడ్‌ను ప్రతిఒక్కరు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్రామయ్య,ఎస్ఐ గిరి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

**రాయపోల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి గ్రామ మాజీ అధ్యక్షుడు మహిపాల్‌తో పాటు 30 మంది నాయకులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో కిష్టయ్య, యాదగిరి, రాజిన్‌కాంత్, భరత్‌చారి, కనకరాజు, అనిల్, కార్తీక్, రమేష్, శ్రీరామ్, షాదుల్లా, కృపాకర్, శ్రీకాంత్, కనకరాజు, భాను, లక్ష్మీనారాయణ తదిరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రజిన్‌కాంత్, చిన్నోల్ల రాజు, కనకయ్య పాల్గొన్నారు

## సిఎం కెసిఆర్‌కు లక్షకు పైచిలుకు ఓట్ల మెజార్టీయే లక్ష్యం

### -ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** ప్రతి కార్యకర్త సిఎం కెసిఆర్ లక్షకు పైచిలుకు ఓట్ల మెజార్టీయే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్‌ఎంపిపి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు గడప గడపకు వెళ్లి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యబిక్షపతి, పిఏసిఎస్ వైస్‌ఛైర్మన్ బాల్‌రాజు, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్‌లు రాందాస్‌గౌడ్, ప్రవీణ్‌చారి, ఆత్మ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, మేకల కనకయ్య, హరిపంతులు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్, మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఐకమత్యంగా ముందుకు సాగాలి



మాట్లాడుతున్న కొట్టాల యాదగిరి

**గజ్వేల్, అక్టోబర్ 16(ప్రభాతవార్త):** ముదిరాజ్‌లు ఐకమత్యంగా ముందుకు సాగాలని ముదిరాజ్ సంఘం ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో రొట్టెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గస్థాయి ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు.119 నియోజకవర్గాలలో ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం ముదిరాజ్‌లను అవమానపర్చినట్లేనన్నారు. ముదిరాజ్‌లు ఐకమత్యంగా ఉండి సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం నాచారం దేవాలయ మాజీ ఛైర్మన్ కొట్టాల యాదగిరి మాట్లాడుతూ ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చాలని పోరాటం చేయాలన్నారు. సిఎం కెసిఆర్ ముదిరాజ్‌లకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు హేమ సురేష్, శ్రీరామ్ నర్సింలు, శ్రీరామ్ కృష్ణ, రాగుల రాజు, రమేష్, సత్యం, సురేష్, కుంట సత్యం, రిప్పల స్వామి, మల్లేశం, రమేష్, గణేష్, వెంకటేశం పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

**మర్కుక్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):** పద్మశాలి సంఘం మండల సమావేశం సోమవారం నిర్వహించి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మర్కుక్ గ్రామానికి చెందిన ఎర్రగుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన ఎంపిటిసి గోలి నరేందర్, ఏడెల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా వల్లకాటి క్రాంతి, కోశాధికారిగా గ్యార శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శిగా కైరంకొండ క్రాంతి, ముఖ్య సలహాదారులుగా వల్లకాటి కదారి, కైరంకొండ నాగభూషణం, సహాయ కార్యదర్శులుగా తలకొక్కుల మల్లేశం, బొద్దుల నర్సింలు, స్వర్గం భవాని, పడిగె శ్రీనివాస్, కార్యదర్శులుగా ఏడెల్లి దాసు, గ్యార బాల్‌నర్సయ్య,అంకం నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా చిప్ప కృష్ణమూర్తి, అంకం రవిరాజు, ఎర్రగుంట నాగరాణి, బొద్దుల అఖిల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం కృషి ఐక్యమత్యంతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన అలయన్స్‌క్లబ్

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** వేద పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అలయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ సోమవనజ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో చిప్ప మచ్చేందర్,క్లబ్ వైస్ గవర్నర్ సోమవశికుమార్, ఝాన్సీక్లబ్ సభ్యురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఏడుగురు విద్యార్థుల ఎంపిక

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సిద్దిపేట ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస ఎస్ ఇండియా సెంటర్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం అన్ క్యాంపస్ పేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి.రాజు తెలిపారు. ఇందులో భాగంగా 94 మంది బిటెక్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మూడు విభాగాలలో అర్హత సాధించిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కింద యేడాదికి నాగులు నుంచి ఐదు లక్షల వరకు వేతనం వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ యశ్వంత్, ప్లేసె మెంట్ అఫీసర్ ప్రవీణ్, గోపికృష్ణ, పిఆర్‌ఓ రఘు తదితరులు పాల్గొన్నారు.



ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

## బాలింతలకు న్యూట్రేషన్ కిట్‌ల పంపిణీ

**న్యాల్‌కల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బాలింతలకు న్యూట్రేషన్ కిట్‌లను పంపిణి చేశారు. ఆసుపత్రిల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 9 మంది బాలింతలకు డాక్టర్ శ్వేత ప్రియ కిట్‌లను అందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత ప్రియ మాట్లాడుతూ 4 నెలల నుంచి 6 నెలల వరకు ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న బాలింతలకు న్యూట్రేషన్ కిట్‌లు అందచేయడం జరగుతుందని, 6నెలల దాటిన వారికి జహీరాబాద్‌లో కిట్‌లను అందచేస్తారన్నారు. కిట్‌లోని సామాగ్రిని వినియోగించే తీరుపై డాక్టర్ బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ మొగులయ్య, సూపర్‌వైజర్ మార్త, వైద్య సిబ్బంది, బాలింతలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** అనారోగ్యంతో తిరిగిరాని లోకాలకు చేరిపోయిన వ్యక్తి కుటుంబానికి మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం అందచేశారు. మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన చాకలి బాలకృష్ణయ్య ఆదివారం కానరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసుకున్న మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల నగదును అందచేశారు. ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడమే మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కలీం, నాయకులు నరేందర్ గౌడ్, కదరి ప్రభు, మైనంపల్లి స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మైనంపల్లి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో సోమవారం నాడు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. రామాయంపేట పట్టణానికి చెందిన జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి, పట్టణానికి చెందిన వైశ్య సంఘం మండల కార్యదర్శి ఎనిశెట్టి అశోక్ గుప్తాలు మండలానికి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలతో మైనంపల్లి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో మెదక్ నుండి పోటీచేస్తున్న మైనంపల్లి రోహిత్ గెలుపుకోసం తాము కృషిచేస్తామని అన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ మండల పార్టీ అధికార ప్రతినిధిగా గోపినాథ్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా తోర్నాల గ్రామానికి చెందిన గోపినాథ్‌రెడ్డిని నియమించినట్లు మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం తెలిపారు. ఈ మేరకు గోపినాథ్‌రెడ్డికి మంత్రి చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేసి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించిన మంత్రి హరీష్‌రావుకు గోపినాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## నేడు బిఆర్‌ఎస్ ప్రగతి ప్రజా ఆశీర్వాద సభ



ప్రగతి ప్రజా ఆశీర్వాద సభకు చేసిన ఏర్పాట్ల దృశ్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాగదేవత దేవాలయం చౌరస్తా సమీపంలోని సిరిసిల్ల రోడ్డులో ఈనెల 17న బిఆర్‌ఎస్ అధ్వర్యంలో ప్రగతి ప్రజా అశీర్వాద పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ప్రగతి ప్రజా అశీర్వాద భారీ బహిరంగ సభకు సిఎం కెసిఆర్ హాజరవుతున్నారు. సాయంత్రం 4 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొనే పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు గత మూడు రోజుల నుంచి బహిరంగ సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నమనేని కిషన్‌రావు సైతం బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

**కొడంగల్, అక్టోబర్ 16ప్రభాతవార్త** కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహిం చిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. నేత్ర వైద్యులు డాక్టర్ హరినా థ్‌నెహ్రు అద్వర్యంలో నిర్వహించిన నేత్ర చికిత్సా శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. కాగా కంటి శుక్లాలు ఉన్న సుమారు 20మందికి ఆపరేషన్‌ల నిమిత్తం మహబుబ్ నగర్‌లోని కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు దాసప్పయాదవ్, శివరాజ్‌పాటిల్, శ్రీనివాస్‌గౌడ్, మురారి వశిష్ట, మున్సి ఎల్ కోఆప్షన్ సభ్యులు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తారు : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్‌పార్టీ అంటెనే క్రమశిక్షణకు మారుపేరని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం కందనెల్లి జీపీఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో మోటివేషనల్ స్పీకర్స్ డాక్టర్ గంప నాగేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మన్‌లచే నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ శిబిరా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు మనకు చాల ఉపయోగపడతాయని అన్నారు. ఎన్నికలలో ఎలా విజయం సాధించాలో చాల అంశాలను ఈ శిబిరం ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ప్రతి అంశాన్ని నోట్ చేసుకొని దాన్ని అమలు చేసుకోవాలని కోరారు. మన బిఆర్ ఎస్‌పార్టీ అంటెనే క్రమశిక్షణ అని, మన ముఖ్యమంత్రి దేశము అశ్చర్యపోయేలా బ్రహ్మాండమైన మెనిపెస్టొ విడుదల చేశారని అన్నారు. శిక్షణ శిబిరానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు భారీగా హజరయ్యారు.

### మిట్ ఆర్వ్ ఇంటర్న్‌షిప్ నియామకాల పెరుగుదల

దేశపు లెగసీ టెక్ సెక్టార్‌లో ప్రముఖ ఆటగాడు మిట్ ఆర్వ్ ఇంట ర్న్‌షిప్ నియా మకాలలో గణనీయమైన పెరుగుదల తో అద్భుతమైన వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది. వారి ఇటీవలి నియామక వ్యూహానికి అనుగుణంగా శ్రామికశక్తిలో 1.5క్వార్టర్-ఓవర్ క్వార్టర్ పెరుగుదలతో ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. సంస్థ యొక్కలక్ష్యం 100 ప్లస్ కంటె ఎక్కువ మంది ఇంటర్న్లను తీసుకురావడం వారు సంవత్సర కాలంలో శాశ్వత ఉద్యోగులుగా మారే అవకాశంఉంది.

## కారు దిగి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్

**జహీరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ సోమవారం బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. సోమవారం పట్టణంలోని శాంతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య సమన్వయకర్త ఆగం చంద్రశేఖర్ సమక్షంలో మాజీ చైర్మన్ కాంగ్రెస్ ఖండువా కప్పుకున్నారు. మురళీకృష్ణగౌడ్‌తో పాటు పలువురు బిఆర్‌ఎస్, ఇతర పార్టీల శ్రేణులు కాంగ్రెస్‌లో చేరిపోయారు. పట్టణంలోని అల్లీపూర్‌కు చెందిన న్యాయవాఇ జుబేరి స్త్మైల్, సయ్యద్ ఆహ్మద్‌లు కాంగ్రెస్ నాయకులు యంజి రాములు యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పట్టణంలోని 3వ వార్డు కసాబ్ గల్లికి చెందిన సైలాని కురేశి అన్నదమ్ములతో పాటు వార్డులోని 100 మంది వరకు కార్యకర్తలు జహీరా బాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆగం చంద్రశేఖర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీక్రిష్ణ గౌడ్‌ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న చంద్రశేఖర్

## ఎన్నికల నియమనిబంధనలు విధిగా పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో ప్రచారం కోసం చేసే ఖర్చులను ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి నోటిఫికేషన్ విడుదల చేసే వరకు పార్టీలపై, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ వేసిన నాటి నుంచి అభ్యర్థుల ఖాతాలో ఖర్చులను లెక్కించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సంఘం అదేశాల ఎన్నికల్లో ఉపయోగించే వాహనాలు, వస్తువులు, అహార పదార్థాలను ఇతర ఖర్చులను లెక్కించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సంఘం సూచించిన ధరలను పరిశీలించి స్థానిక డిమాండ్‌ను బట్టి అయా వస్తువులను ఉండాల్సిన ధరల విషయంలో సూచనలు, సలహాలు అందించాల్సిందిగా కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మోహన్‌లాల్, శ్రీనివా స్, ఎం.డి.మునీర్, జగదీశ్వర్‌గుప్తా, మధు, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అసిస్టెంట్ రిజిస్ట్రర్ అమృత్‌సేనరెడ్డి, అర్డీఓ జనార్థన్‌రెడ్డి, డిఎస్‌ఓ తనూజ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



బతుకమ్మ 2023 వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కవితి

**కంది, అక్టోబరు 16, ప్రభాతవార్త:** ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తెలంగాణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ 2023 వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్సీ, భారత జాగృతి అధ్యక్షురాలు కవితి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓడిఎఫ్ తెలంగాణ మాఖ్య కన్వీనర్ పడాల వీరేవం, కోశాధికారి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంనాయక, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి పద్మావతి, భాస్కర్, బిఆర్‌ఎస్ సంగారెడ్డి యువ నాయకులు భరత్‌రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులుగా వెంకటేశం

**ఝరాసంగం, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులుగా మండలంలోని మాచ్నూర్ గ్రామానికి చెందిన వెంకటేశంను నియమించారు. జిల్లా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వెంకటేశంను నియామక ఉత్తర్వులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండప్ప తదితరులు పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్ గెలవాలని తుల్జాపూర్‌కు పాదయాత్ర



చింత ప్రభాకర్ గెలుపును కాంకిస్తూ తుల్జాపూర్‌కు పాదయాత్రగా వెళుతున్న కౌన్సిలర్ శ్రీనివాస్

**సదాశివపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శాసన సభకు వెళ్లేలా ఆశీర్వదించాలని వేడుకుంటూ పట్టణలోని 22వ వార్డు కౌన్సిలర్ సేనావత్ శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి అమ్మవారి సన్నిదికి పాదయాత్రగా పయనమర్యారు. పట్టనంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ సంగారెడ్డి అభ్యర్థి చింత ప్రభాకర్ జండా ఊపగా శ్రీనివాస్ తుల్జాపూర్‌కు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చింత ప్రభాకర్ శాసన సభ ఎన్నికల్లో భారీ మెజార్టీలో విజయం సాధించాలని ఆశిస్తూ నవీన్, గణేష్, వినోద్, నాగేష్, తిరుపతి, విజయ, ఆనందం, సంతోష్ తదితరులతో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, సాతాని శ్రీశైలం, చౌదరి ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, బిఆర్‌ఎస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, షమీ తదితరులు పాల్గొన్నారు.



అందోలు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో బిఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

## కమీషన్ల కాంగ్రెస్ మనకవసరమా?

### కెసిఆర్ పథకాలే పభుత్వానికి శ్రీరామరక్ష : ఎమ్మెల్యే క్రాంతికిరన్

**జోగిపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరవైఏళ్ళు అధికారంలో ఉన్నపుడు ఏనాడు పేదప్రజల సంక్షేమాన్ని గూర్చి పట్టించుకోని కాంగ్రెస్, ఎన్నికలు సమయం రావటంతో కళ్లబొల్లిమా టలు చెబుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ విమర్శించారు. సోమవారంనాడు జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన అందోలు నియోజకవర్గస్థాయి బిఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి హాజరై ప్రసంగించారు. ఎన్నికలవేళ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అసంబద్ధ ప్రచారాలు చేస్తుందని, నిజానికి కాంగ్రెస్ వారికి చిత్తశుద్ధిఉంటే వారి ప్రభుత్వాలు ఉన్న కర్ణాటక, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాలలో వాటిని అమలుచేసి చూపాలని సవాలు విసిరారు. తొమ్మిదేళ్లుగా అధికారానిక దూరం కావటంతో కమీషన్లకు అలవాటు పడ్డ కాంగ్రెస్ నాయకులు అమలుకు చేతకాని హామీలు ఇచ్చైనాసరే అధికారం దక్కించుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వారికి ఎప్పుడూ ప్రజాసంక్షేమం పట్టదని, కేవలం కమీషన్ల కక్కుర్తే ఉంటుందని అపహాస్యం చేశారు. కానీ రాష్ట్రంలో నిరంతరం అన్నివర్గాల సంక్షేమాన్ని సమగ్రంగా ఆలోచించేది ముఖ్యమంత్రి కేసిఆరేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే బిఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రంలోని అన్ని పల్లెల్లో సమగ్రమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మనం కొత్త చేయాల్సిన పనిలేదని, మనం చేసిన పనులు, మేనిఫెస్టోలోని విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా తెలియచేస్తే చాలని, తమ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం చౌటకూరు మండలం వెంకటకిష్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్‌ఎస్‌లో చేరారు. సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, ట్రేడ్‌ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, డిక్కీ వైస్ ప్రెసిడెంట్ చంటి రాహుల్‌కిరన్, జోగిపేట ఎఎంసి ఛైర్మెన్ పల్లె సంజీవయ్య, లింగాగౌడ్‌లతోపాటు పార్టీకి చెందిన ఎంపిపిలు, జడ్పీటిసీలు పాల్గొన్నారు.

## దళితుల సమగ్ర అభివృద్ధికి పార్టీలు కట్టుబడి ఉండాలి : శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**చిన్నకోడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** తరతరాలుగా అంటరానితనం కుల వివక్షకు గురవుతున్న దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణతో పాటు దళితుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటూ దళిత సాధికారతను సాధించేందుకు నాణ్యమైనా విద్య, వైద్యాన్ని అందించేలా రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీలు ఇవ్వలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని అనంతసాగర్‌లో డిబిఎఫ్ దళిత మ్యానిఫెస్టోపై సమావేశం నిర్వహించి అయన మా ట్లాడారు. విశ్వ విద్యాలయాల పట్ల వివక్షను విడనాడలన్నారు. ప్రభుత్వ పాఠశాల లు, హస్టల్స్, గురుకులాలలో కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చే హామీలకు చట్టబద్దత కల్పించాలన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు హామీ ఇవ్వాలన్నారు. దళితబంధు పథకాన్ని రూ.25 లక్షలకు పెంచాలన్నారు. దళితుల కుటుంబాలకు భూ పంపిణీ చేయాలన్నారు. దళితులపై దాడులు నివారించడానికి ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధర చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలన్నారు. అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయాలన్నారు. డిబిఎఫ్ నాయకులు అస లక్ష్మణ్, మెట్ల శంకర్, దాసరి ఎగొండ స్వామి, రాజేందర్, వేణు, బీమ్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం



ఏకగ్రీవ తీర్మాణాన్ని అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** సిద్దిపేట బిఆర్‌ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకు లక్ష 50 వేల మెజార్టీ అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఓబులాపూర్ మదిర శంకరయ్యకుంట గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం, గ్రామస్తులు అందరూ కలిసి హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణం అందించారు. ప్రతి గ్రామంలో హరీష్‌రావుకు సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. ఏకగ్రీవ తీర్మాణాన్ని మండల బిఅర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కాముని ఉమేష్‌చంద్ర, ములకల కనకరాజు, ములకల కుంటయ్య, కొండం రవీందర్‌రెడ్డి, కీసర పాపయ్య, మేడికాయల వెంకటేశం, బండి మల్లేశం, కన్కల ఐలయ్య, స్వామి, చంద్రయ్య, వెంకటయ్య, కనకయ్య, యాదయ్య, సత్యనారాయణస్వామి, శివయ్య, నరసయ్య, దుర్గయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### బిజెపికి రాజీనామా బిఆర్‌ఎస్‌లో చేరిక

చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు మణికాంత్‌రెడ్డి, గూడ మహేందర్‌రెడ్డి, ఎఫ్పివో రైతు సొసైటీ డైరెక్టర్లు గూడ మాధవరడెడ్డి, రాపోలు శ్రీనివాస్‌రెడ్డితో పాటు మరో 50 మంది కార్యకర్తలు అ పార్టీకి రాజీనామా చేసి బిఅర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఅర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ బిఅర్‌ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు ఉమేష్, ఇట్టబోయిన శ్రీనివాస్, ముగారెడ్డి, కన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీనే

### ఉత్తంచంద్, నర్సింలు

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీనే అని.. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల జీవితాలకు వెలుగు దీపాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ మాయమాటలను ఇన్నాళ్లపాటు ఓర్చుకున్నామని, ఇప్పుడు ఆ ప్రసక్తే లేదని ప్రతి కార్యకర్త తెగేసి చెప్పున్నారని అన్నారు. సోమవారం తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వినోజ్‌దీన్, శ్యామ్‌కుమార్, రాజు, గౌషోద్దీన్, మల్లారెడ్డి, అబ్దుల్ రహీమ్, కె.గోపాల్, లక్ష్మణ్‌గౌడ్, యండి సికిందర్, కుమ్మరి రమేష్, నారాయణ, అంబ్రేష్‌తో పాటుపలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం చెప్పారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతో మంది పేదకుటుంబాలలో కాంగ్రెస్ పార్టీ వెలుగులు నింపిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యాంరెంటీ పథకాలు ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నాయని తెలిపారు.



సిద్దివినాయక ఆలయం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## సిద్దివినాయుడి సన్నిధి నుంచి బిఆర్‌ఎస్ ప్రచారం ప్రారంభం

### ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే, చైర్మన్‌లు

**న్యాల్‌కల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ప్రథమ పూజలందుకునే పార్వతీ దేవి తనయుడు శ్రీ సిద్దివినాయకుడి ఆలయం నుంచి బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్దివినాయకుడి ఆలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎంపిపి అంజమ్మ, జడ్పీటిసి స్వప్న భాస్కర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్ కుమార్ తదితరులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామానికి చేరుకుని గ్రామంలోని ఆయా వీధుల గుండా తిరిగాదూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, గ్రామంలో బిఆర్‌ఎస్ హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసొద్దిన్, బిఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికుమార్, నాయకులు పాండురంగారావు పాటిల్, హనీఫ్, పాండు పాటిల్, ఉమేష్ పాటిల్, విఠల్, ఈశ్వర్ బబ్లూ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నిన్న కాంగ్రెస్‌లోకి.. నేడు తిరిగి స్వంత గూటికి



బిఆర్‌ఎస్‌లోకి తిరిగి చేరిన ఎంపిటిసి కిషన్ రాథోడ్

**జహీరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మాజీ మంత్రి ఆగం చంద్రశేఖర్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌసాబాద్ ఎంపిటిసి సభ్యులు కిషన్ రాథోడ్ సోమవారం తిరిగి బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరి పోయారు. ఎంపిటిసి సభ్యులు కిషన్ రాథోడ్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం సోమవారం కిషన్ రాథోడ్ ఇంటికి చేరుకుని పలు విషయాలపై చర్చించి తిరిగి బిఆర్‌ఎస్ పార్టీలో చేరేలా తన వంతు కృషి చేయడంతో కిషన్ రాథోడ్ వై నరోత్తం పార్టీ ఖండువా కప్పి తిరిగి కారెక్కించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ యూసుఫ్, వినాయక్‌రెడ్డి, యస్ గోపాల్, పడియాల్ తండా సర్పంచ్ రూప్‌సింగ్ రాథోడ్, చున్నంబట్టి సర్పంచ్ ఉమేష్ లాల్ రాథోడ్, ఉప సర్పంచ్‌లు జాను రాథోడ్, కే రూప్ సింగ్, తండా పార్టీ అధ్యక్షులు మధు చౌవాన్, సునీల్‌కుమార్, వార్డు సభ్యులు అర్జున్ చౌవాన్, గోవింద్, నారాయణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం

**బొంరాస్‌పేట్, అక్టోబర్16, ప్రభావార్త :** బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో నవరాత్రులలో భాగంగా రెండవ రోజు దుర్గామాత శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మ వారి మండపాల దగ్గర భక్తులు, చిన్నారులు, మహిళాలలు, గ్రామపెద్దలు ఆనందంతో ఆటపాటలు ఆడిపాడారు. తుంకిమెట్ల గ్రామంలో దుర్గామాత నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు తెలిపారు. సర్పంచ్ నారాయణ, కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం

**బొంరాస్‌పేట్, అక్టోబర్16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట, ఏర్పుమళ్ళ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ తాలుక బ్లాకు అధ్యక్షులు అధ్యక్షులు జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి పార్టీ నాయకులు పాల్గోని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన ఉందని వారు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ బందెయ్య, ఎచ్ఎం బాబ, రామ య్య, సుభాన్, వెంకటయ్య, అంజయ్య, శ్రీనివాస్, నాయకులు, పాల్గోన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా అమ్జద్‌ఖాన్ ఏకగ్రీవ ఎన్నిక

**పూడూరు. అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా అమ్జద్‌ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ అమ్జద్‌ఖాన్‌కు నియామక పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ సం దర్భంగా గ్రామపార్టీ అధ్యక్షుడుగా నియమితుడైన అమ్జద్‌ఖాన్ మాట్లాడుతూ తన ను నమ్మి పార్టీ పదవి ఇచ్చిన జిల్లా, మండల పార్టీ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపి, గ్రామంలో పార్టీ అబివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల పార్టీ నాయకులు లింగప్ప, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** అంత్యక్రియల కోసం భాధిత కుటుంబాలకు ఆయా పార్టీల నాయకులు ఆర్థిక సహాయం అందజేసారు. పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో చెంగొల్ యాదగిరి మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి రూ. 6వేలు నాయకులు పొట్టిపల్లి అజయ్‌రెడ్డి, గోవర్ధన్, బందెష్, శివానందరెడ్డి, నర్సిములు, రామక్రిష్ణ, శ్రీనివాస్.మల్లప్ప, శ్రీను ద్వారా అందజేసారు. అదే కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కార్యాకర్తల ద్వారా రూ. 5 వేలు అందజేసారు. పెద్దేముల్ గ్రామంలో అవ్వ పాండు మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ద్వారా జడ్ పిటిసి దారాసింగ్ మృతుడి కుటుంబానికి రూ. 5 వేలు నాయ కులు ఎల్లారెడ్డి, డివై నర్సిములు, డాక్టర్‌రమేష్, రాజు, ముజీబ్ ద్వారా అందజేసారు.

### మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన

పామాయిల్ నిజమైన ప్రయోజనాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ కోల్‌కత్తాలోని ఫోరం కోర్ట్‌యార్డ్‌మాల్‌లో విని యోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భగా అదానీ విల్మార్ లిమిటెడ్ సీఈఓ అంగ్షు మల్లిక్ మాట్లాడుతూ పామాయిల్ గురించి ఖచ్చితమైన సమాచారం అవసరం మాత్రమే కాదని, విజ్ఞానవంతమని తెలిపారు.